# Govt. Degree College For Women Gadwal.

## DEPT: OF ECONOMICS

TOPIC : Extension lecturer

Extensiam lecturer - 2021 - 2022

Department: Economics

lecturer : Suresh - lect in Economics
M.A L D College.
Gadwal.



Lecturer sign

Principal
PRINCIPAL
Priyadarshini
Govt. Degree College For Women
GADWAL - 509 125.


EXTENSION LECTURER


EXTENSION LECTURER

పరిమిత స్వామ్యపు పోటీ మార్కెట్ ?

కొద్ది మంది అమ్మకం దారులు సజాతీయమైనవి లేదా ప్రత్యామ్నాయ వస్తువులను ఉత్పత్తి చేస్తు పోటీపడుతారు. ఏకస్వామ్యము, ఏకస్వామ్యపు పోటీల మధ్య ఉండే మార్కెట్ స్థితిని పరిమిత స్వామ్యము అంటారు. సంస్థలు సజాతీయమైన వస్తువులు తయారు చేస్తే దానిని శుద్ధ పరిమిత స్వామ్యం (pure oligopoly) అని వైవిధ్య వస్తువులు చేస్తే దానిని Inperfect oligoply) అని అంటారు.

## పరిమితస్వామ్యపు లక్షణాలు :-

1. **బహుకొద్ది సంస్థలు (కొద్ది మంది అమ్మకం దారులు) :-**
పరిమిత స్వామ్యపు మార్కెట్లో వస్తువులను ఉత్పత్తి చేసే అమ్మే అమ్మకం దారులు బహుకొద్ది సంఖ్యలో ఉంటారు.

2. **పరస్పర ఆధారము :-** సంస్థలు బహుకొద్ది సంఖ్యలో ఉండటము వలన సంస్థ పరస్పరము ఆధారపడుతాయి ఒక సంస్థ తీసుకోనే చర్యలు ప్రభావము మిగిలిన సంస్థల పై ఉంటుంది. ప్రతి సంస్థ తీసుకోనే చర్యలు ప్రభావము మిగిలిన సంస్థల పై ఉంటుంది. ప్రతి సంస్థ ప్రత్యర్థి సంస్థల చర్యలను పరిగణనలోకి తీసుకోని తన విధానాన్ని నిర్ణయించుకొంటుంది. తాను తీసుకొనే నిర్ణయాలపైన ప్రత్యర్థులు ఎలాంటి ప్రతి చర్య తీసుకుంటారో ముందే ఊహించాలి.

3. **ప్రకటనలు (అమ్మకపు వ్యయాలు) :-** ఈ మార్కెట్లో సంస్థలు పరిమిత సంఖ్యలో ఉండటము లేక వలన పరస్పరము ఆధారపడటము వలన వాటి మధ్య ఉండే పోటీ వల్ల, మరియు ఇవి ఉత్పత్తి చేసే వస్తువులు ఒకే విధంగా ఉండటము వలన వినియోగ దారులను ఆకర్షించడానికి వ్యాపార ప్రకటనల మీద ఎక్కువ ఖర్చు పెడతారు.

**సామూహిక ప్రవర్తన :-** పరిమితస్వామ్యములో ~~ఉత్పత్తి దారుని~~ ప్రవర్తన-ము సంస్థల మధ్య ఉండే పరస్పర ఆధారము, పరస్పర విరుద్ధమైన ప్రవర్తన ప్రతి చర్యకు సమానముగా ప్రతి చర్య ఉండటము వల్ల ఒకొక్కసారి సంస్థలు పరస్పరము సహకరించుకొంటాయి. మరొక సమయంలో లాభాలను గరిష్టము చేసుకోవడానికి పోటి పడతాయి. సహకారము, విరుద్ధములు పరిమితస్వామ్యములో ఉంటాయి.

**అనిశ్చితమైన డిమాండ్ రేఖ :-** పరిమిత స్వామ్యములో ఉత్పత్తి దారుని ప్రవర్తనము నిరంతరముగా తెలుసుకోవడము, ధర, వస్తు పరిమాణములో వచ్చే మార్పుల వల్ల డిమాండ్ రేఖలో వచ్చే మార్పు సంస్థలు గుర్తించ లేరు. ఒక సంస్థ తన ధర, వస్తు పరిమాణములో మార్పు తెచ్చినట్లైతే ప్రత్యర్థుల ధర, వస్తుపరిమాణములో అంచనాకు అందని ప్రతి చర్యకు దారి తీసి వాటి ప్రభావము తిరిగి తన సంస్థ యొక్క ధర, వస్తుపరిమాణము పై ఉంటుంది. కాబట్టి డిమాండ్ రేఖ అనిశ్చితంగా ఉంటుంది.

**ధర నాయకత్వము (Price Leadership) :-** పరిమిత స్వామ్య మార్కెట్ లో సంస్థలో పెద్ద సంస్థ నిర్ణయించిన ధరను ఇతర సంస్థలు అనుసరించడంను ధర నాయకత్వము అంటారు.

**ధర దృఢత్వము (Price Rigsidity) :-** ప్రతి వ్యాపార సంస్థ ధరను నిర్ణయించే-టప్పుడు ఇతర వ్యాపార సంస్థతో పోల్చుకొంటుంది. ఒక వ్యాపార సంస్థ ధరను పెంచిన మిగిలిన వ్యాపార సంస్థలు ధరను స్థిరముగా ఉంచుతాయి. ఒక వ్యాపార సంస్థ ధరను తగ్గించిన మిగిత వ్యాపార సంస్థలు ధరను తగ్గిస్తాయి. ధరను తగ్గించిన, పెంచిన రెండు చర్యల వల్ల వ్యాపార సంస్థకు నష్టం వాటిల్లుతుంది. అందువల్ల వ్యాపార సంస్థలు మార్కెట్లో ఒకే ధరకు అమ్ముతాయి.

**8. సంస్థల ప్రవేశానికి అవరోధాలు :-** పరిమితస్వామ్యములో సంస్థల మధ్య పోటి ఎక్కువగా ఉండటము వలన దీర్ఘకాలములో సంస్థల ప్రవేశానికి కొన్ని అవరోధాలు ఉంటాయి.